అసెంబ్లీ ముట్టడికి తరలిరావాలి

టిటిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సోమశేఖర్

సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త: విద్యాశాఖలో పదోన్నతులు, బదిలీలు చేపట్టంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలరర్ఎం సోమశేఖర్ ఆరోపించారు. ఈ నెల 13న నిర్వహించే అసెంబ్లీ ముట్టడికి ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలపునిచ్చారు. దసరా సెలవుల్లో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల కొరత, పర్యవేక్షణలేమితో విద్యాప్రమాణాలు దిగజారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాశాఖలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై యుఎస్‌పిసి ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద చేపట్టనున్న సామూమిక నిరాహార దీక్షలకు అనుమతించకపోవడంతో యుఎస్‌పిసి రాష్ట్ర నాయకులు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారన్నారు. ఉద్యమాన్ని నిరుగార్చేందుకు సోమవారం ఉదయం నుంచే యుఎస్‌పిసి నాయకులను ముందస్తుగా అరెస్టులు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడిని అభినందించిన సునీతారెడ్డి

నర్సాపూర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: నర్సాపూర్ మండలం రాంచంద్రాపూర్ గ్రామానికి చెందిన సారమల్లేష్ కురుమ మెదక్ జిల్లా కురుమ సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక కావడం జరిగింది. సోమవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డిని మర్యాధ పూర్వకంగా హైద్రబాద్‌లోని ఆమె నివాసంలో కలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె కురుమ సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సారమల్లేష్ కురుమను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె శుభాకాంక్షలు తెలియ జేశారు. రాంచంద్రాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీశైలం కురుమ,రాయిలాపూర్ పర్పంచ్ శేఖులు కురుమ, నర్సాపూర్ మండల కురుమ సంఘం అధ్యక్షులు నవీన్‌కుమార్ కురుమ, సభ్యులు రవి కురుమ, ఎల్లేష్ కురుమ, ఆంజనేయులు కురుమ పాల్గొన్నారు.

గుండువాగు వంతెనకు రూ.17 లక్షలు మంజూరు

- పాత వంతెనకు మరమ్మత్తులు చేశాం

- వార్త కథనంపై ఏఈ రియాజ్‌అలీ వివరణ

టేక్మాల్,సెప్టెంబరు 12,ప్రభాతవార్త: గుండువాగుపై వంతెన..ప్రభుత్వ వ్యయం గుండార్భణం..! అనే శీర్షిక వార్త దిన పత్రికలో ప్రచురించిన విష యం తెల్సిందే. కాగా ఈవిషయమై ఆర్ అండ్‌బి ఏఈ రియాజ్ అలీని సోమవారం ప్రభాతవార్త వివరణ కోరగా పాత వంతెనకు మరమ్మత్తులు చేయడం జరిగిందని దానికి రూ.17 లక్షలు మంజూరు అయ్యాయన్నారు. మరమ్మత్తులో భాగంగా వంతెనకు 3 అధనంగా పైపులను వేయడంతో పాటు రోడ్డుపై సిమెంట్ పని చేయడం జరిగిందన్నారు. పాత వంతెనకు కొత్త పూత పూసి 17 లక్షల రూపాయలు బిల్లు చేయడంపై పలు విమర్శలు వెళువెత్తున్నాయి. మామూళ్ల మత్తులో పనులు చేయిస్తూన్నారో లేక నిర్లక్ష్యంతో పనులు చేయిస్తూ మమ అనిపిస్తు ప్రజా ధనాన్ని వృధాచేయడం ఏంటని ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకే తెలియాలని అంటున్నారు. ప్రభుత్వం పనులు చేపడితే అది అందరికి మేలు జరిగేలా ఉండాలి. ఆర్ అండ్‌బి అధికా రుల నిర్వాహకం చూస్తే ప్యాచ్ వర్క్ పేరుతో గుండు వాగుపై ఉన్న వంతె నపై చేసిన పనులు నగుబాటును తెస్తున్నాయి. ఈ పనులపై సమాగ్ర విచారణ చేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వజ్రోత్సవాల విజయవంతానికి కృషి చేయాలి

కలెక్టర్, అదనపు కలెక్టర్లులు అధికారులకు సూచన

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హరీష్

మెదక్ అర్బన్, సెప్టెంబర్12 ప్రభాతవార్త: ఈ నెల 16 నుండి 18వ తేదీ వరకు నిర్వహించనున్న తెలంగాణ జాతీయ సమైక్యత వజ్రోత్సవాలు విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హరీష్ కోరారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జాతీయ సమైక్యతా వజ్రోత్సవ ఏర్పాట్లపై ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్‌లతో కలిసి వేడుకల నిర్వహణపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెప్టెంబర్ 16న మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల్లో 15 వేల మందితో ర్యాలీలు నిర్వహించుటకు ఆర్‌డీవోలను నోడల్ అధికారులుగా నియమించామని, వారు సంబంధిత శాసన సభ్యుల సూచనల మేరకు రూట్ మ్యాప్ రూపొందించుకొని ర్యాలీలు ఏర్పాటు చేయాలన్నారు. ర్యాలీలో జాతీయ పతాకాలు రెపరెపలాడాలన్నారు. ఈ ర్యాలీలో కళాశాల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొనేలా చూడాలని, ఆయా నియోజకవర్గాల్లో మండలాల నుండి ర్యాలీకి వచ్చే వారి కోసం బస్సులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ర్యాలీ అనంతరం జరిగే సభకు సరైన వేదికను ఏర్పాటు చేసి సభను విజయవంతం చేయాలన్నారు. ర్యాలీలో పాల్గొన్న అందరికీ రుచికరమైన భోజనం అందించాలని, ఇందుకు సరైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. సెప్టెంబర్ 17న కలెక్టరేట్‌లో జాతీయ పతాకావిష్కరణ ఉంటుందని, అనతరం హైదరాబాద్‌లో ఆదివాసీ భవన్, బంజార భవన్‌ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా నుండి షెడ్యూల్డ్ తెగలు వారు పాల్గొనేందుకు సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు జాబితా సిద్ధం చేయాలన్నారు. సెప్టెంబర్ 18న కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో కవి సమ్మేళనం, సాంస్కృతి కార్యక్రమాలు, సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని మాట్లాడుతూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా రోడ్డుకు ప్రక్కగా ర్యాలీ సాగేలా చూడాలన్నారు. సభాస్థలి వద్ద, సీటింగ్ ఏర్పాటు, బ్యారికేడింగ్ పక్కాగా ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు సాయిరాం, వెంకట్ ఉపేందర్‌రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా రవాణాధికారి శ్రీనివాస్‌గౌడ్, డీఎస్పీ సైదులు, యాదవరెడ్డి, జిల్లా పరిషత్ సీఈవో శైలేష్, డీఎం అండ్ హెచ్‌వో వెంకటేశ్వర్లు, డీఈవో రమేష్ కుమార్, జిల్లా యువజన సంక్షేమాధికారి నాగరాజు, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సత్యనారాయణ, బీసీ అభివృద్ధి అధికారి కేశారాం, జిల్లా గిరిజన సంక్షేమాధికారి జెంలా, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఇందిర, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు, ఎంఈవోలు తదితర అధికారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ డబుల్‌బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలి

జిహెచ్ఎంసీ కమిషనర్‌కు సిఐటియు వినతి

పటాన్‌చెరువు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూం ఇండ్లు కేటాయించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. సోమవారం సిహెచ్ఎంసీ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కమీషనర్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ 2017సంవత్సరంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. మండలంలోని కొల్లూర్, కర్ధనూర్, పోచారం గ్రామాల్లో ఇండ్ల నిర్మాణం దాదాపుగా పూర్తయిందని, ముత్తంగి, చిట్కుల్, కొడకంచి, జిన్నారం గ్రామాల్లో ఇండ్ల నిర్మాణం కొనసాగుతోందని పేర్కొన్నారు. పటాన్‌చెరువు పట్టణంలో 7వేల మంది ఇండ్ల కోసం ధరఖాస్తు చేసుకున్నారని గుర్తు చేశారు. స్వంత ఇండ్లు లేక అద్దె ఇంట్లో అద్దెలు కట్టుకోలేక పేదలు అవస్థలు పడుతున్నారని, అందుకు అర్హులందరికి ఇండ్లు కేటాయించాలని నాగేశ్వర్‌రావు డిమాండ్ చేశారు. ఇండ్ల కోసం ధరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కృష్ణ, శివరాజ్, సంజీవ్, సతీష్, బుచ్చిరెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

జిహెచ్ఎంసి కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వర్‌రావు

ప్రజావాణికి ఫిర్యాదుల వెల్లువ

పరిశీలించి ప్రజలకు న్యాయం చేయాలని కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు అధికారులకు సూచన

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ప్రజలకు న్యాయం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ అధికారులను అదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరి ంచి మాట్లాడా రు. ప్రజావాణి సమస్యలను సంబంధిత శాఖల అధికా రులు అర్జీలను క్షుణంగా పరిశీలించి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు.

కలెక్టర్‌కు సమస్యలను వివరిస్తున్న డాకూర్ గ్రామస్తులు

విలేఖరులతో మాట్లాడుతున్న కిసాన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షులు కోదండరెడ్డి, పాల్గొన్న నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: డాకూర్ గ్రామలో నిర్మించిన 104 డబుల్ రూమ్ కేటాయింపులో జరిగినటువంటి అక్రమాలను అరికట్టాలని, నిజమైన అర్హులకు డబుల్ బెడ్ రూమ్‌లను కేటాయించాలని డిమాండ్ చేస్తూ నేడు గ్రామస్తులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిం చారు. ఈ ధర్నా కార్యక్రమంలో సాహసం రాష్ట్ర అధ్య క్షులు డాక్టర్ ముప్పారం ప్రకాశం, డాకూర్ సర్పంచ్ పూజారమేష్ గౌడ్ సుమారు 200 మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రా ష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూమ్‌ల యొక్క నిర్మాణాలు, కేటాయింపులు స్థానిక నాయకుల యొక్క అవినీతి, అక్రమాలు, అధికారుల నిర్లక్ష్యం ద్వారా నిజమైన పేలు ఎవరైతే ఉన్నారో వారికి ఈ డబుల్ బెడ్ రూమ్స్ ఇండ్లు దక్కక రాష్ట్ర ప్రభుత్వం యొక్క లక్ష్యం నీరుగారి పోతుందన్నారు. ముఖ్యంగా సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి స్వగ్రామం డాకూర్ గ్రామంలో నిర్మించినటువంటి 104 డబుల్ బెడ్ రూమ్‌ల కేటాయింపులో అవకతవకలు జరిగాయన్నారు. ఈ అక్రమాలపై గతంలోని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం వల్ల ఒకటికి రెండుసార్లు డాకూర్ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌ల కేటాయింపులపై విచారణలు జరిపి నిజమైన అర్హుల లిస్టును ప్రకటించి కేటాయింపులు కూడా చేసి ఉన్నారు. ఈ కేటాయింపులలో కూడా అనర్హుల పేర్లు కొంత మందిని రావడం వల్ల తిరిగి ఫిర్యాదులు చేయడం చేత, భవనాల కేటాయింపు తాత్కాలికంగా ఆపివేసి మళ్లీ సరైన విచారణ జరిపిస్తామన్న చెప్పిన అధికారులు నేటికి ఈ డబుల్ బెడ్ రూమ్స్‌లు కేటాయింపులపై ఒక సరైన పరష్కారం చూపించడం లేదు అన్నారు. కాబట్టి తక్షణమే ఈ డబుల్ బెడ్ రూమ్‌ల యొక్క సమస్యను పరిష్కరించాలని గ్రీవెన్స్‌లో ఉన్న జిల్లా కలెక్టర్ కలిసి డిమాండ్‌తో కూడిన విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

పట్టాదారులకు భూములు అప్పగించాలి

కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొండదరెడ్డి, డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి టౌన్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త: రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన సాగుతోందని, ఏండ్ల తరబడి భూముల్లో పంటలను సాగుచేసుకున్న రైతు లకు ధరణి పేరుతో రైతులకు అవస్థలకు గురిచేస్తోందని కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు కొండదరెడ్డి, డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డిలు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గం సత్వార్ గ్రామ రైతుల సమస్యలపై వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంతగా కోదండరెడ్డి మాట్లాడుతూ 2017లో టిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి కార్యక్రమాన్ని అమలు చేసిందని, నాటి నుంచి ఏం డ్లుగా పంటలను సాగు చేసుకుంటున్న భూములను రైతులు కోల్పోవాల్సిన దుస్థితి దాపురించిందని విచారం వ్యక్తం చేశారు. సత్వార్ గ్రామంలోని రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, అందుకు అవస రమైన రికార్డులను జిల్లా కలెక్టర్‌కు అందచేశామన్నారు. పక్షం రోజుల్లో వక్ఫ్ భూములను రద్దు చేసి పట్టాలు ఉన్న వా రికి రిజిస్ట్రేషన్ చేయించి పాసుపు స్తకాలు అందేలా చూడాల్సిన అవసరం జల్లా కలెక్టర్‌కు ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూన కూన సంతోష్, ఉదయ్ భాస్కర్, జార్జి తదితరులు ఉన్నారు.

సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లో..

పెండింగ్ అర్జీలపై అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారిం చి సత్వరమే అన్నింటికి పరిష్కార మార్గం చూపాల న్నారు. అర్జీదారుడు మళ్లీ తిరిగి అర్జీ పెట్టుకోకుండా పరిష్కారం చూపాలని అధికారులను అదేశించారు. భూ సంబంధిత సమస్యలు, రెండు పడకగదుల ఇల్లు, అసరా పెన్షన్లు ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ మొత్తం 63 వినతులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమం లో డిఆర్వో చెన్నయ్య, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్

రెండు వారాల్లోగా ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం

జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : రెండు వారాల్లోగా ఓటరు కార్డుకు అధార్ అనుసంధానం వంద శాతం పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ అధికారులను అదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఓటరు నమోదు కార్యక్రమంపై స్వీప్ కమిటీ అధికారులతో నిర్వహించిన సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. ఎపిక్ కార్డుకు అధార్ అనుసంధాంలో జిల్లా 60 శాతానికి పైగా ఎపిక్ కార్డులకు అధార్ అనుసంధానం పూర్తి అయి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో ఉందని అయినా ఇంకా వంద శాతం ఎపిక్ కార్డుకు అధార్ అనుసంధానం పూర్తి కానందున రెండు వారాల్లోగా వంద శాతం పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. మూడు రోజుల్లోగా ప్రత్యేక గ్రామ సభలు,స్వయం సహాయక సంఘాల సమావేశాలు నిర్వహించి ప్రజాస్వామ్య ప్రక్రియల్లో ఓటరు ప్రాముఖ్యతను తెలిపి ప్రతి ఒక్కరూ ఎపిక్ కార్డుకు అధార్ అనుసంధానం చేసుకునేలా చూడాలన్నారు. అలాగే 2022 జనవరి 18 సంవత్సరాలు నిండిన యువకులందరూ విధిగా ఓటర్లుగా నమోదయ్యేలా పాఠశాలలు, కళాశాలలు,నెహ్రూ యువ కేంద్రం ద్వారా యువజన సంఘాలకు, ఎన్ఎస్ఎస్, ఎన్సీపి అభ్యర్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల బూత్ లెవల్ అధికారులుగా అత్యధిక అంగన్‌వాడీ టీచర్లు,విఅర్ఎలు ఉన్నందున వారికి అధార్ అనుసంధానం, కొత్త ఓటర్ కార్డు నమోదుపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలలో అధార్ నమోదుపై రూపొందించిన పోస్టర్లను ప్రదర్శించాలన్నారు. ఎపి కార్డు అధార్ అనుసంధానం, నూతన ఓటరు నమోదపై రూపొందించిన పోస్టర్లను అధికారులు అవిష్కరించారు. సమావేశంలో జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్వో చెన్నయ్య, డిఆర్‌డిఓ గోపాల్‌రావు, డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, డిడ బ్యుఓ రామ్‌గోపాల్‌రెడ్డి, డిఎంఅండ్‌హెచ్ కాశీనాథ్, డిపిఆర్ఓ రవికుమార్, మెప్మా పీడీ హనుమంతరెడ్డి, జిల్లా ఇంటర్ మీడియట్ అధికారి, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్

జాతీయ అవార్డు ఆహ్వానం పత్రాన్ని తీసుకుంటున్న జీవరత్నం

జాతీయ సేవారత్న అవార్డుకు జీవరత్నరం ఎన్నిక

గుమ్మడిదల, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: గుమ్మడిదల మండల కేంద్రకు చెందిన జీవరత్నం బహుజన సాహితి అకాడమీ వారు ప్రతి ఏటా నిర్వహించే అవార్డుకు ఎన్నికైనట్లు నేషనల్ అవార్డు సేలక్షన్ కమిటీ చైర్మన్ నల్ల రాధాకృష్ణ అవార్డు ఎంపిక ఆహ్వాన పత్రాన్ని ఆదివారం నాడు హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అందించినట్లు ఆయన తెలి పారు. ఈ సందర్భంగా జీవరత్నం మాట్లాడుతూ నవంబర్ 13వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఆల్ ఇండియా బహుజన రైటర్స్ మూడవ నేషనల్ కాన్ఫరెన్స్‌లో దేశ నలుమూలల 26 రాష్ట్రాల నుండి సుమారు 20 వేల మంది డెలిగేట్స్ పాల్గొంటారని తెలిపారు. ఈ అవార్డు ప్రతిఏటా ప్రజా ఉద్యమకారులు, సంఘ సేవకులకు, కవులకు పత్రిక రంగంల వారికి స్వచ్ఛాంద సేవా సంస్థలకు ఈ అవార్డు అందజేస్తారని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గౌతమ్, రాష్ట్ర కో-ఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు, రాష్ట్ర ఉప అధ్యక్షులు సామాట్ గోవర్ధన్, దళితరత్న ఏర్పాల శ్రీనివాస్, కరుణాకర్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

సింగూరుకు భారీ వరద

మూడుగేట్లు ఎత్తివేత.. అప్రమత్తమంటున్న అధికారులు

పుల్కల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త: బంగాళఖాతంలో అల్పపీడనంతో కురుస్తున్న భారీ వర్షాలకు సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని మంజీరా ప్రాజెక్టు నిండుకుండలా మారింది. గత నాలుగైదు రోజులుగా మంజీరా నదికి ఎగువన ఉన్న సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్, నారాయణఖేడ్ డివిజన్‌లతో పాటు కర్ణాటక, మహారాష్ట్రలలో కురుస్తున్న భారీ వర్షాల మూలంగా ప్రాజెక్టులోకి వరద నీరు చేరుకుంది. ప్రాజెక్టు సామర్థ్యం 29,917 టీఎంసీల కాగా 29,350 టీఎంసీల నిల్వ ఉంది. ఇన్ ఫ్లో 36,650 క్యూసెక్కులు అవుట్ ఫ్లో 35,491 క్యూసెక్కులుగా అధికారులు ప్రకటించారు. జూన్, జులై నెలల్లోనే ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టానికి చేరుకోవడంతో అప్పట్లోనే క్రస్ట్ గేట్లు ఎత్తి వరద నీటిని దుగువకు వదిలారు. నాలుగైదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తోడు పై నుంచి వస్తున్న వరద నీరు ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌లో కలువడంతో ఈ నెల7వ తేదీన 15వ క్రస్ట్ గేటు, జల విద్యుత్ గేట్ ద్వార 11,510 క్యూసెక్కుల నీటిని దిగువకు వదలినట్లు నీటి పారుదల శాఖ అధికారులు పేర్కొంటున్నారు. గత శుక్రవారం రాత్రికి ఏకదాటిగా వరుణుడు తన ప్రతాపం చూపడంతో అదే రోజు అర్ధరాత్రి 1 గంటకు 6వ క్రస్ట్ గేటును 2.50 మీటర్ల ఎత్తు ఎత్తారు. గేటు ఎత్తే సమయానికి ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 18,500 క్యూసెక్కులు నమోదయింది. శనివారం ఉదయం 6 గంటలకు వరద నీటి ప్రవాహంల భారీ వ్యత్యాసం కనిపించింది. అర్ధరాత్రి ఇన్‌ఫ్లో 18,500 క్యూసెక్కులుగా నమోదైన నీటి ప్రవాహం ఉదయం 6గంటలకు అది కాస్తా 24,735 క్యూసెక్కులకు చేరింది. గంటా రెండు గంటల వ్యవధిలోనే నీటి ప్రవాహంలో మార్పులు కనిపిస్తుండటంతో నీటి పారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు శనివారం మధ్యాహ్నం 1గంటకు 9వ క్రస్ట్ గేటును 2 మీటర్ల ఎత్తుకు ఎత్తేశారు. సాయంత్రం 3 గంటలకు 6, 9, 15 క్రస్ట్ గేట్ల స్పిల్ వే గుండా వరద నీటిని దిగువన గల మంజీర జలాశయానికి వదులుతున్నారు. అక్కడ సైతం 4, 7, 8, 9 క్రస్ట్ గేట్లను ఎత్తి ఎగువ నుంచి ఎంత వస్తుందో అంతే వరద ప్రవాహాన్ని దిగువకు వదులుతున్నారు. కాగాజల విద్యుత్ గేట్ గుండా 2,745 క్యూసెక్కులు, ప్రధాన ఎడమ కాలువకు 150 జంట నగరాలైన సికింద్రాబాద్, హైద్రాబాద్ ప్రజలకు తాగు నీటి అవసరాలకు హెచ్ఎండబ్లుఎస్‌కు 80, మిషన్ భగీరథకు 70 క్యూసెక్కులు, ఆవిరి 360 క్యూసెక్కులు (మొత్తం 36,650 క్యూసెక్కులు)వరద నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 523.600 మీటర్లకు 29.917 టీఎంసీలు కాగా శనివారం సాయంత్రం 3 గంటల వరకు ప్రాజెక్టులో 523.505 మీటర్లకు 29.350 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నట్లు నీటి పారుదల అధికారుల రికార్డులు దృవీకరిస్తున్నాయి. సంగారెడ్డి జిల్లాతో పాటు మహారాష్ట్ర, కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాల మూలంగానే ప్రాజెక్టులోకి వరద నీరు పెరుగుతోందని ప్రాజెక్టు డీఈఈ నాగరాజు, జెఈఈ మహిపాల్‌రెడ్డిలు పేర్కొన్నారు.

సింగూరు ప్రాజెక్టు నుంచి నీటి విడుదల దృశ్యం

కలెక్టర్ చేతుల మీదుగా పోషణ పోస్టర్ విడుదల

సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: పోషణ మాసం సందర్భంగా ప్రతి అంగన్‌వాడి సెంటర్‌లో ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం అవగాహన కార్యక్రమం నిర్వహించి ఆ ఫోటోలను జన ఆందోళన డ్యాష్ బోర్డ్‌లో అప్‌లోడ్ చేయాలి. అలాగే ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లో జామ, నిమ్మ, బత్తాయి, మామిడి, బొప్పాయి లాంటి పండ్ల చెట్లు, కూరగాయల చెట్లను పెట్టి న్యూటి, గార్డెన్‌లను ఏర్పాటు చేయాలన్నారు. స్కూల్ బేస్‌డ్ ఆక్టివీటీస్ నిర్వహించాలన్నారు. అలాగే హెల్త్ డిపార్ట్‌మెంట్ వాళ్ళతో కో-ఆర్డినేట్ చేసుకొని మెడికల్ క్యాంపు, ఎనిమియం క్యాంపులు నిర్వహించాలి, స్పెషల్ గ్రీత్‌డ్రైవ్ నిర్వహించి జిల్లాలోని అతి తీవ్రలోప పోషణలోప పోషణ పిల్లలను గుర్తించి వారిని సాధారణ స్థితిలోకి తీసకువచ్చేలా కృషి చేయాలన్నారు. పోషణ మేళ, న్యూటి, పంటల పోటీలు నిర్వహించాలన్నారు.జాతీయ పోషణ మాసం సందర్భంగా పోషణ పోస్టర్స్‌ను విడుదల చేసి పోషణ మాసం ప్రోగ్రామ్ జిల్లాలో లాంచింగ్ చేయడం జరిగిం ది. దీనిలో వివిధ శాఖల అధికారులు జిల్ల కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్లు వీరారెడ్డి, రాజర్షి షా, ఆర్‌డిఓ, డిఆర్‌డివో, జెప్పి సీఈఓ, డిపివో, డిడబ్ల్యూఓ పద్మావతి, సిడిపివోస్, డిఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ గాయత్రీదేవి, పోషణ అభియాన్ సిబ్బంది ఎం సౌమ్య, వి నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

పోలీస్ స్టేషన్‌లో యువజన కాంగ్రెస్ శ్రేణులు

యువజన కాంగ్రెస్ శ్రేణుల ముందస్తు అరెస్టు

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: వీఆర్ఏలకు మద్దతుగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న యువజన కాంగ్రెస్ శ్రేణులను సోమవారం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కొన్ని రోజులుగా వీఆర్ఏలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడమే కాకుండా, వారికి మద్దతుగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న యువజన కాంగ్రెస్‌శ్రేణులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు అవారి శేఖర్, ప్రేమ్ కుమార్, దయాసాగర్, అమీరోద్దీన్, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

హవేళిఘనపూర్ మండలంలో కాంగ్రెస్ నాయకులు...

మెదక్, సెప్టెంబర్12 ప్రభాతవార్త: హవేళిఘనపూర్ మండలంలో సోమవారం కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ వీఆర్ఏలు సమస్యలు పరిష్కరించాలంటూ సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. వీఆర్ఏలకు మద్దతు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం హేయమైన చర్య అన్నారు. కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం ప్రభుత్వ పిరికితనానికి నిదర్శనమని చెప్పారు. అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అరెస్టు అయిన వారిలో భూపతి యాదవ్, బీసీ సెల్ అధ్యక్షులు రమేష్ తదితరులు ఉన్నారు.

టేక్మాల్‌లో...

టేక్మాల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త: విఆర్ఎల న్యాయపరమైన డిమాండ్లను తక్షణమే తీర్చాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్, మండల కో ఆప్షన్ సభ్యులు మజర్ డిమాండ్ చేశారు. సోమవారం టేక్మాల్ లో సమస్యల పరిష్కారం కోరుతూ విఆర్ఎలు చేపట్టిన నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ప్రకటించింది. మద్దతు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు టేక్మాల్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఆర్ఎల సమస్యలను పరిష్కరించకపోతే గత ప్రభుత్వాలకు పట్టినగతే ఈ ప్రభుత్వానికి పట్టడం ఖాయమన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేనిపక్షంలో భవిష్యత్తులో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కిశోర్, మాజీ సర్పంచ్ పాపయ్య, విద్యాసాగర్, శివమల్లయ్య, అనిల్, వీరేంధర్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షానికి దూప్‌సింగ్ తండా బ్రిడ్జి ధ్వంసం

మెదక్, సెప్టెంబర్12 ప్రభాతవార్త: హవేళిఘనపూర్ మండలంలో గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షానికి దూప్‌సింగ్ తండా బ్రిడ్జి ధ్వంసం అయింది. ఈ సందర్భంగా వాడి గ్రామ సర్పంచి యామిరెడ్డి మాట్లాడుతూ తండా వాసులకు బయటకు రావాలంటే పూర్తిగా బ్రిడ్జి ధ్వంసం అయిందతెలిపారు. మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షానికి బ్రిడ్జి చుట్టు ప్రక్కల కోతకు గురై మట్టి కొట్టుకుపోవడం వలన బ్రిడ్జి కుంగిపోయి విరిగి పోయిందని, తండా వాసులకు రాకపోకలు జరగకుండా ఉండడం తండావాసులకు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు బ్రిడ్జికి త్వరగా మరమ్మత్తులు చేసి తండా వాసులకు రాకపోకలు పునరుద్ధరించాలని ఆయన అధికారులను కోరారు.

అక్రమ అరెస్టులు ఆపాలి.. సమస్యలు పరిష్కరించాలి

-యుఎస్‌పిసి నేతలు

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్12 ప్రభాతవార్త: ఈనెల 13న యుఎస్‌పీసీ ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీకి వెళ్లకుండా నాయకులను బైండోవర్‌ల పేరుతో ముందస్తుగా అరెస్టు చేయడం ప్రభుత్వం తమ వైఫల్యాలను దాచిపెట్టి ప్రయత్నంలో భాగమేనని యూఎస్‌పీసీ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు సంగయ్య, శ్రీనివాస్‌రావు, వెంకట్‌రామ్‌రెడ్డి, పద్మారావు అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ రెండు రోజుల ముందే వనపర్తి, నారాయణపేట, సిద్దిపేట, నల్గొండ జిల్లాల్లో నాయకుల అరెస్టులు ప్రశ్నిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులపై ప్రభుత్వ అణిచివేతకు నిదర్శనమని, విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కా రం ద్వారా ప్రజలకు నాణ్యమైన విద్యనందించే ఒక విశాల ప్రయోజనం కోసం ఉద్యమిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులపై ప్రభుత్వ అణిచివేత వైఖరిని యూఎస్‌పీసీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా రెండు టర్ముల కాలంలో విద్యపై ప్రభుత్వం వహిస్తున్న నిర్ల క్ష్యాన్ని సమీక్షించుకుని ఉపాధ్యాయుల పదోన్నతులు, నియామకాలు చేపట్టి ప్రొఫెసర్ల, విద్యా పర్యవేక్షకాధికారుల పోస్టులనుండి ఎస్జీటీ పోస్టుల వరకు నింపి, విద్యా ప్రమాణాలలో రాష్ట్రాన్ని ఒక గౌరవప్రదమైన స్థాయికి పెంచాలని, జీవో 317 ద్వారా ఉత్పన్నమైన అన్ని సమస్యలు సాగతీత లేకుండా పరిష్కరించాలన్నారు. పాఠశాలల్లో అన్ని మౌళిక సదుపాయలు కల్పించి, సేవా సిబ్బంది నియామకాలు చేయాలని, పాఠశాలల గ్రాంట్లు విడుదల చేయాలని, జీతాలు సక్రమంగా చెల్లించాలని డిమాండ్ చేశారు.

విఆర్ఏల ముందస్తు అరెస్టు

చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: తోటి వీఆర్ఏ చనిపోతే కనీసం అంత్యక్రియలకు వెళ్లనివ్వరా అంటూ సంఘం మండల అధ్యక్షుడు గడ్డం మైపాల్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కామారెడ్డి జిల్లాకు చెందిన వీఆర్ఏ రవి పే స్కేల్ జీవో అమలు కాదనే మనస్థాపంతో ఆదివారం ఆత్మహత్య చేసుకోగా, మండల వీఆర్ఏలు రవి అంత్యక్రియలకు వెళ్తారెమో అని సోమవారం వీఆర్ఏలను అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు. నేడు రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు అసెంబ్లీని ముట్టడిస్తామని వారు తెలిపారు. ఆనంద్, నాగులు, అచ్చయ్య, అంజయ్య, నర్సింహులు, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

టేక్మాల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని టేక్మాల్‌లో ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానం చేశారు. మండల పరిధిలోని అన్ని పాఠశాలల్లో నుంచి 28 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల ఇంచార్జ్ విద్యాధికారి నీలకంఠం, ఎంపిపి అధ్యక్షురాలు స్వప్న, టేక్మాల్ సర్పంచ్ సుప్రజ భాస్కర్, ఎంపిటీసీ వాణి, కోఆప్షన్ సభ్యులు మజర్, ఉపాధ్యాయసంఘాల నాయకులు అమీరోద్దిన్, సుభాష్, రమేష్, వసంత, వినోద్, దుర్గయ్య, శివశంకర్ సహదేవ్, నరేంధర్, శ్రావణ్, మల్లేశం, రవి, సంతోష్, గొవర్ధన్, చంద్‌పాషాలు ఉన్నారు.

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

చిన్నశంకరంపేట,సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: తీసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు అర్థికంగా ఎదగాలని డీపీఎం కెన్నడీ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళా సంఘాలలోని సభ్యులు బ్యాంకుల నుండి తిసుకున్న రుణాలను సద్వినియోగం చేసుకోవాలని, నూతన వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా అబివృద్ధి చెందేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. తిసుకున్న రుణాలను సకాలంలో ఎప్పటికప్పుడు చెల్లించాలని, సంఘం సమావేశాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డిఎమ్‌జీలు నాగరాజు, లాలు నాయక్, దత్తు, సీసీ యశోద, కిషన్, నాగరాజు, కృష్ణ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీపీఎం కెన్నడీ

గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

మండల సర్వ సభ్య సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం

పెద్దశంకరంపేట, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: మండల సర్వ సభ్య సమావేశాలకు గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకోవాలని సర్వ సభ్య సమావేశంలో సభ్యులు ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించారు. సోమవారం ఎంపీపీ జంగం శ్రీనివాస్ అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు శాఖల అధికారుల పనితీరుపై సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా వైద్యాధికారి వినయ్ మండల సమావేశలతో పాటు విధులకూ దుమ్మా కొట్టడంపై సభ్యులు మండిపడ్డారు. ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఈ విషయమై జిల్లా వైద్యాధికారితో ఫోన్‌లో మాట్లాడి మండల వైద్యాధికారిని తొలగించి వెంటనే వేరొకరిని నియమించాలని సూచించారు. అదేవిధంగా విద్యుత్ శాఖ ఏఈ శంకర్ ప్రజాప్రతినిధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కుంట్ల రాములు సభ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఆయా శాఖల అధికారులు తమ నివేదికలను సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారులు పనితీరును మార్చుకోవాలని సూచించారు. అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు విధిగా మండల సర్వ సభ్య సమావేశాలకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రియాజుద్దీన్, మండలపరిషత్ ఉపాధ్యక్షులు లక్ష్మీ రమేష్, రైతుబంధు అధ్యక్షులు సురేష్‌గౌడ్, నీటి పారుదల శాఖ డీఈ రోహిణి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎంపీపీ

పొంగిపొర్లుతున్న డిండి ప్రాజెక్టు

భారీ వర్షాలకు పొంగుతున్న వాగులు, వంకలు

వెల్దుర్తి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. మండల కేంద్రమైన వెల్దుర్తిలోని దేవతల చెరువులోకి భారీగా వరద నీరు చేరడంతో చెరువు అలుగు పోస్తుంది. అలాగే మాసాయిపేట మండలంలోని కొప్పులపల్లి వద్ద గల హల్దీ ప్రాజెక్టులోకి భారీగా నీరు చేరడంతో అలుగు పారుతుంది. అలాగే హల్దీవాగులో నిర్మించిన చెక్ డ్యాంలు సైతం నిండి పొంగి పొర్లుతున్నాయి.

అమరవీరుల సంస్మరణ సభను జయప్రదం చేయండి

కరపత్రం విడుదల చేస్తున్న సీపీఎం నాయకులు

కొహేడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: మద్దూరు మండలం వీరాబైరన్ పల్లిలో ఈనెల 15న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల సంస్మరణ సభను నిర్వహించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో సంస్మరణ సభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. నాడు భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వన ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించారని తెలిపారు. 1947 అగస్టు 15న దేశానికి స్వాతంత్రం సిద్దిస్తే తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం పాలనలో ఉందని నైజాం పాలను వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రాంతంలో గెరిల్లా పోరాటం సాగిందన్నారు. బైరాన్‌పల్లి కేంద్రంగా నిజాం రజాకారులను తిప్పికొట్టారని దీనిని మనసులో పెట్టుకున్న నిజాం ఈ పోరాటాన్ని అణిచివేయాలని పన్నాగం పన్ని బైరాన్‌పల్లి గ్రామంలో 1948 అగస్టు 27న 96 మందిని ఊచ కోత కోశారని తెలిపారు. బైరాన్‌పల్లిలో నిర్వహించే సభకు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంపి తమ్మినేని వీరభద్రం, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు హాజరవుతారని తెలిపారు. సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు చొప్పరి రవికుమార్, రమేష్, శ్రీనివాస్, సంపత్, స్వామి, వీరన్న,లింగం, సతీష్ పాల్గొన్నారు.

శ్రీసంతోషిమాత దేవాలయం హుండీ లెక్కింపు

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :

జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయం 142 రోజుల హుండీ అదాయాన్ని సోమవారం కార్యనిర్వహణ అధికారి పి.విశ్వనాథ శర్మ, దేవాలయ చైర్మన్ మాంకాల నవీన్‌కుమార్, ధర్మకర్త మండలి సభ్యులు గాదగోని సత్యంగౌడ్, కొమురవెల్లి కళ్యాణి, ఎక్స్ అఫిసియా సభ్యులు శాకం మధుసూదన్ శర్మ,అలయ పూజారి పి.రామకృష్ణ అధ్వర్యంలో దేవాలయంలోని 6 హుండీల లెక్కింపు చేపట్టారు. 142 రోజులకు గానూ దేవాలయ అదాయం రూ.3,61,756 వచ్చినట్లు వారు తెలిపారు. అలాగే 46 యుఎస్ఎ డాలర్లు రాగ వాటిని మార్చి చెక్కు రూపములో అలయ బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. అలాగే భక్తుల హుండీలో సమర్పించిన వెండి, బంగారు వస్తువులను మిశ్రమాలను తిరిగి హుండీలోనే పెట్టినట్లు తెలిపారు. లెక్కింపులో శ్రీ సంతోషిమాత సేవా సమితి సభ్యులు, మాతృ మండలి సభ్యులు, వాసు కృష్ణమాచారి, పాండే, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీసంతోషిమాత దేవాలయ హుండీ లెక్కిస్తున్న సిబ్బంది

ప్రజా సంగ్రామ యాత్రకు బయలుదేరిన బిజెపి నాయకులు

ప్రజా సంగ్రామ యాత్రకు తరిలిన బిజెపి నాయకులు

నర్సాపూర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ చేపట్టిన నాలుగవ విడత ప్రజా సంగ్రామ యాత్రకు నర్సాపూర్ బిజెపి నాయకులు తరిలి వెళ్ళారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విదానాలను ప్రజలకు వివరిస్తు వారి సమస్యలను తెలుకునేందుకు బండి సంజయ్‌కుమార్ చేపట్టిన మూడు విడతల ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతంగా జరిగా యని తెలిపారు. ఈమేరకు ప్రస్తుతం నాలుగవ విడత ప్రజా సంగ్రామ యాత్ర ప్రారంబిస్తున్నందున ఈ యాత్రకు నర్సాపూర్ నుండి బయిలు దేరుతున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ బిజెపి నాయకులు వాల్లాస్ మల్లేష్‌గౌడ్, బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పాపగారి చిన్న రమేవ్‌గౌడ్,శివ్వంపేట బిజెపి మండల అధ్యక్షులు నల్ల రవిగౌడ్,నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, ఓబిసి మోర్చాజిల్లా కార్యదర్వి హరిగౌడ్, మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన~ార్యదర్శి రహీమ్‌కాన్, శివ్వంపేట మండల ప్రధాన కార్యదర్శి అశోక్, నర్సాపూర్ మండల ఉపాధ్యక్షులు రాజు, బిజిలీపూర్ భూత్ అధ్యక్షులు మాస్ యాదగిరి, నవాపేట భూత్ ప్రధాన కార్యదర్శి నరాల నాగరాజు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజాసంగ్రామ యాత్రలో పాల్గొన్న కొహెడ మండలం నేతలు

పాదయాత్రలో పాల్గొన్న బిజెపి నాయకులు

కొహేడ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : బిజెపి మండల అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం, సర్పంచ్ మ్యాకాల చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి ద్యాగటి సురేందర్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిల్లి నర్సయ్యగౌడ్, బిజెవైఎం మండల అధ్యక్షులు కంది సత్యనారాయణరెడ్డి తదితరులు సోమవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుత్బుల్లాపూర్ నుంచి ప్రారంభించిన నాల్గో విడత ప్రజా సంగ్రామ యాత్రలో పాల్గొనా ్నరు. పాదయాత్రలో నూతన కరీంగనర్ పార్లమెంట్ బిజెపి నియోజకవర్గ కన్వీనర్‌గా ఎన్నికైనా బోయినిపల్లి ప్రవీణ్‌రావును బిజెపి మండలశాఖ పక్షన శాలువాతో సత్కరిం చారు. అలాగే సిద్దిపేట, కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి, గంగాడి కిష్టారెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ నాయకులు జన ్నపురెడ్డి సురేందర్‌రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు నాగిరెడ్డి, విజయ్‌పాల్‌రెడ్డిలను మండల పార్టీ అధ్యక్షులు వెంటటేశం సన్మానించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మరొకరికి గాయాలు

దుబ్బాక, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:

రెండు ద్విచక్ర వాహనాలు ఎదురు ఎదురుగా వస్తు ఒక దానికి ఒక్కటి ఢీకొని ఒకరు మృతి మరొక్కరికి తీవ్రగాయాలనై సంఘటన దుబ్బాక పట్టణ పరిధిలో చెల్లాపూర్ వార్డులో సోమవారం చోటు చేసుకుంది. దుబ్బాక ఎస్ఐ మహేందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చెల్లాపూర్ వార్డుకు చెందిన సంగోజు బాలయ్య(75) వడ్రంగి పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. బాలయ్య ఎక్సెల్‌పై దుబ్బాక నుండి స్వగ్రామానికి వెలుతుండగా అదే క్రమంలో కంకణాల రమేష్ చెల్లాపూర్ నుండి దుబ్బాకకు బైక్‌పై వెలుతున్న క్రమంలో రెండు వాహనాలు ఎదురుఎదురుగా ఒక దానికి ఒక్కటి ఢీ కొట్టుకోవాడంతో సంగోజి బాలయ్యను చికిత్స నిమ్మితం 100 పడకల ఆస్పత్రికి తరలించగా ఆస్పత్రిలో మృతి చెందాడు. కంకణాల రమేష్‌కి తీవ్ర గాయాలు కావడంతో 108లో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. రమేష్ అప్పటికే మద్య తాగినట్లు పోలీసులు గుర్తించారు. మృతిని భార్య వరలక్ష్మి ఫిర్యాదు మేరకు రెండు వాహనాలు ఢీ కొట్టడంతో నా భర్త బాలయ్య మృతి చెందాడాని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందని తెలిపారు.

మత్తడి దూకుతున్న పెద్ద చెరువు

జోరు వానలు... మత్తడి దూకుతున్న చెరువులు

చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురిసిన వర్షానికి మండలం వ్యాప్తంగా ఉన్న వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. గ్రామాల్లోని చెరువులు జలకళను సంతరించుకుంటున్నాయి. మండల వ్యాప్తంగా చెరువులు మత్తడి దూకుతున్నాయి. చిన్నశంకరంపేట-అంబాజీపేట శివారులో గల పెద్ద చెరువు నిండి మత్తడి దూకుతున్నది. అలాగే గజగట్లపల్లి,మడూర్, శాలీపేట, రుద్రారం, చందంపేట తదితర గ్రామాలలోని చెరువులు నిండుకుండలా మారాయి.

నేడు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

కొల్చారం, సెప్టెంబర్12 ప్రభాతవార్త: మండల పరిధిలోని పోతంశెట్టిపల్లి చౌరస్తాలోని హనుమమ్మ గార్డెన్స్‌లో నేడు మంగళవారం మధ్యాహ్నం 1.00 గంటలకు ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం జరుపబడుతుందని మండల విద్యాధికారి నీలకంఠం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

గజగట్లపల్లిలో పోషకాహార వారోత్సవాలు

పోషకాహార వారోత్సవాల్లో అవగాహన కల్పిస్తున్న సర్పంచి

చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: గర్భవతులు, బాలింతలు, చిన్నపిల్లలు మంచి పోషక ఆహారం తీసుకోవాలని గజగట్లపల్లి సర్పంచి అవుసుల మీనా అన్నారు. సోమవారం మండల పరిధి గజగట్లపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాలను నిర్వహించారు. సర్పంచి మాట్లాడుతూ శారీరక మానసీక ఆరోగ్యానికి పోషకాహారం ఎంతో ముఖ్యం అని అన్నారు. పౌష్టికాహారం తినడం వల్ల పుట్టబోయే క్షేమంగా ఉంటారని, ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు తీసుకున్నట్లయితే పోషక పదార్థాలు సమృద్ధిగా అందుతాయని అన్నారు. ఏ ఆహార పదార్థాలు తిసుకుంటే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి యాదగిరి, అంగన్‌వాడీ టీచర్లు స్వప్న, వసంత, నాయకులు రవిందర్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి బూత్ అధ్యక్షుడు స్వామికి పితృ వియోగం

కొల్చారం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: మండల కేంద్రంకు చెందిన బీజేపీ బూత్ అధ్యక్షులు దొంకెన స్వామి తండ్రి దొంకెన శాఖయ్య సోమవారం స్వర్గస్థులయ్యారు. శాఖయ్య గ్రామంలో చేసిన సేవలు మరువలేనివని గ్రామస్థులు కన్నీరుమున్నీరయ్యారు.

22న జిల్లా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం

మెదక్ అర్బన్, సెప్టెంబర్12 ప్రభాతవార్త: జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ అధ్యక్షతన ఈ నెల 22న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో జిల్లా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం జరుగుతుందని జెడ్పీ ముఖ్య కార్య నిర్వహణాధికారి వెంకట శైలేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ప్రజాత్రినిధులు మాజరవుతారని, కాబట్టి అధికారులు సమగ్ర సమాచారంతో సమావేశానికి సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

వినాయక లడ్డుల వేలంపాట..

కొల్చారం, సెప్టెంబర్12 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని యువ గణేష్ మండలి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన లడ్డు వేలంపాటలో ఎల్లాపురం లక్ష్మీనారాయణ రూ. 18వేలకు మొదటి లడ్డును తీసుకున్నారు. రెండవ లడ్డును పిట్ల నాగరాజు రూ. 12 వేల రూపాయలకు తీసుకున్నారు. చౌరిగారి కిషన్ మరో లడ్డు రూ. 9 వేల తీసుకున్నారు. వివిధ లడ్డులను వేలంపాట వేయగా మొత్తం 75 వేల రూపాయలు వచ్చినట్లు అధ్యక్షులు కొంపల్లి దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. శివాలయంలో ప్రతిష్టించిన వినాయకుని లడ్డులను వేలం వేయగా కొల్చారం గ్రామానికి చెందిన సాతెల్లి సాయికుమార్ (ఎస్ఐ) రూ.12,500 లకు మొదటి లడ్డును కైవసం చేసుకున్నారు. రెండవ లడ్డును అమెరికాలో ఉంటున్న ముత్యం ప్రవీణ్ ఆన్‌లైన్‌లో వేలంపాట పాడి రూ.10.000 కైవసం చేసుకున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ మండలి సభ్యులు పిట్ల పాపయ్య, రాజన్‌గారి రాజు, రవి, వనమాల అనిల్ కుమార్, హరి, శేఖర్, శ్రీను, సంగమేశ్వర్, భాస్కర్, రాజేందర్‌గౌడ్, భూమేష్, నాగేందర్, ప్రభాకర్, రాజిరెడ్డి, దశరథ్, పాండురంగాచారి, కావేష. తమ్మలి సంతు తదితరులు పాల్గొన్నారు.

అలుగు పారుతున్న చెరువుకుంట..ఇబ్బందుల్లో ఎస్సీ కాలనీవాసులు

కొల్చారం, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో చెరువు కుంట నిండి అలుగు పారడం వల్ల ఎస్సీ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ఈ సందర్భంగా సోమవారం విశ్రాంత ఉద్యోగి సంజీవులు మాట్లాడుతూ ఎస్సీ కాలనీ వాసులు నిత్యావసరాలకు ఊరిలోకి వెళ్లాలన్నా, పాఠశాలకు పిల్లలు వెళ్లాలంటే, ఒకటే రోడ్డు సౌకర్యం ఉండటం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయం పట్ల అధికారులకు ఎన్నోసార్లు వినతిపత్రం అందజేయడం జరిగిందని, సర్పంచి మూడు నెలల్లో బ్రిడ్జి నిర్మిస్తామని వాగ్దానం చేశారని, ఇకనైనా దయతలచి బ్రిడ్జిని నిర్మించాలని కోరుకుంటున్నామన్నారు. ఈ విషయం పట్టించుకోనట్లయితే కలెక్టరేట్‌కు ఎదుట ధర్నా చేస్తామని చెప్పారు. బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించాలని ఎస్సీ కాలనీ వాసులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బ్యాగరి సంజీవులు, పోతగాళ్ల భాగయ్య, వల్లె పోచయ్య, ఎర్రోళ్ల పోచయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

దర్మసేనా యూత్ గణేశ్ లడ్డు వేలం రూ. 22,200

నర్సాపూర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: నర్సాపూర్‌లోని శ్రీరామ్‌నగర్ కాలనీలో ధర్మసేనా యూత్ అద్వర్యంలో ప్రతిష్టించిన గణేశ్ 11 వరోజున నిమజ్జనంకు తరిలివేళ్ళారు. అనంతరం ఈ గణేశ్ లడ్డు మహాప్రసాదాన్ని వేలం వేయగా నర్సాపూర్ పట్టణానికి చెందిన ఆకుల రవిందర్ సేట్ 22వేల 2 వందలకు పాట పాడి ఈ గణేశ్ లడ్డు మహాప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు.కాగా ఈ గణేశ్ నిమజ్జనోత్సవ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో, నియమ నిష్టలతో ఘ

అణభేరి ప్రభాకర్‌రావు విగ్రహానికి పూలమాల మాలవేస్తున్న దృశ్యం

అమరవీరుల సంస్మరణ సభలు విజయవంతం చేయాలి

హుస్నాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త : తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన అమరవీరుల సంస్మరణ సభలు బైరాన్‌పల్లిలో ఈనెల 17వరకు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ సభలను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్లబండి శశిదర్ పిలుపునిచ్చారు. సోమవారం బైరాన్‌పల్లికి బయలుదేరిన ఆయన పార్టీ నాయకులతో కలసి మహ్మదాపూర్ గుట్టల్లో అణభేరి ప్రభాకర్‌రెడ్డితో పాటు మరో 12 మంది మందిని స్మరించుకుంటూ హుస్నాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రభాకర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం హుస్నాబాద్ మండల బాద్యులు గుగులోతు శివరాజ్, జిల్లా కమిటి సభ్యులు రవికుమార్, నాయకులు రాజునాయక్, సంపత్, సుధాకర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

వాటర్ ట్యాంకు నిరా ్మణానికి భూమి పూజ చేస్తున్న దృశ్యం

నంగునూర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : గ్రామాలభివృద్ధే టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని జెపితండా గ్రామంలో నిర్మించ తలపెట్టిన వాటర్ ట్యాంకు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి లక్ష్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు మంత్రి తన్నీరు హరీష్‌రావు అదేశాలతో ఎ గ్రామంలో తాగునీటి ఇబ్బందులు రాకుండా ప్రజల అవసరాల దృష్ట్యా వాటర్ ట్యాంకులు నిర్మించడం జరుగుతుందన్నారు. రైతులకు ఉచితంగా 24 గంటలు కరెంటు సరఫరా చేస్తున్న ఘతన సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులకే దక్కుతుందన్నారు. రైతులకు సాగునీటి ఇబ్బంది లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కాల్వల ద్వారా ప్రతి చెరువును నింపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బిక్షపతినాయక్, అజిత్, కో-అపరేటివ్ చైర్మన్లు కోల రమేష్‌గౌడ్, మైపాల్‌రెడ్డి, ఎంపిటిసి ఎడ్ల జోష్ణ నరసింహా రెడ్డి, మిషన్‌భగీరథ డిఈ కృష్ణ, ఉపసర్పంచ్, నాయకులు, వార్డు సభ్యులు, మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విఆర్ఎలకు జీతం పెంచకూడదని వినతి

తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

బెజ్జంకి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: వీఆర్ఎలుచేస్తున్న నిరసన వెనుక స్వార్థం ఉందని వారిని క్రమబద్ధీకరణ చేయొద్దని..జీతాలు సైతం పెంచకూడదని ఓటాబంధీ గ్రామ సేవకులు సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయప్రకాష్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. విఆర్ఎలుగా చెలామని అవుతున్న వారు జీతభత్యంకోసం సమ్మె చేస్తున్నారని పూర్వకాలం నుంచి పెద్ద కుటుంబాల ఉండడం వలన ఒక్కరిని మాత్రమే గ్రామ సేవకులుగా నియమించామని కానీ ఇప్పుడు జీతాలు పెరిగినందున నియమించిన వ్యక్తులు వారికే జీతం రావాలని ఎవరితో చర్చించకుండా కేవలం స్వార్థం కోసమే నిరసన చేపట్టారని ప్రభుత్వం వారిని క్రమబద్ధీకరణ చేయొద్దన్నారు. ఓటాబంధీ గ్రామ సేవకులమైన తమనే విఆర్ఎలుగా పరిగణించాలని కోరారు. శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసేందుకు తమకు అనుమతులు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఓటాబంధీ గ్రామ సేవకులు పాల్గొన్నారు.

పెద్దిరాజును సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

పెద్దిరాజును సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు

మిరుదొడ్డి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : ఉస్మానియా యూనివర్శిటీలో పిహెచ్‌డి పూర్తిచేసి గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా మండలంలోని కొండాపూర్‌కు చెందిన పెద్ది రాజు కవిత దంపతులను ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు తుమ్మల బాలరాజు, డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంటకయ్య, ఎఎంసి చైర్మన్ వల్లాల సత్యనారాయణలు మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో రాజు క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. అలాగే పిహెచ్‌డి తెలంగాణఉద్యమంలో ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల పాత్ర అనే అంశంపై చేశారని గౌరవ డాక్టరేట్ పొందడం మండలానికే గర్వకారణం అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రాములు, పన్యాల వెంకట్‌రెడ్డి, కాలేరు శ్రీనివాస్, కిష్టయ్య, పిట్ల సత్యనారాయణ, జోగారి బాలనరసయ్య, శంకర్, కార్యదర్శులు మమతా, రవీందర్, టిఆర్ఎస్ నాయకులు సూకురు లింగం, భూపతిగౌడ్ పాల్గొన్నారు.

'దళితబంధు' అర్హులైన వారికే అందజేయాలి

బెజ్జంకి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : దళితబంధు రెండవ విడతలో భాగంగా అసలైన అర్హులకే అందజేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లింగాల లక్ష్మణ్ అన్నారు. సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల అధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ దమ్మని రాముకు దళితబంధు ఎంపిక పక్రియ పారదర్శకంగా చేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దళితబంధు పథకం పూర్తిగా పేదవారికే కేటాయించాలని పార్టీ, బంధు ప్రీతి వంటి అంశాలకు తావివ్వకుండా అందరినీ సమాన దృష్టితో చూసి యానిట్లు కేటాయించాలని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి, నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు శానగొండ శ్రావణ్‌కుమార్, కోడిమంజు బాబు, దోనె వెంకటేశ్వర్‌రావు, సంగేం రాజేందర్, గంగుల ఎల్లం, నరేష్ పాల్గొన్నారు.

ఎంపిడిఓకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్సీ సెల్ కాంగ్రెస్ నాయకులు

సమస్యలు పట్టించుకోని ఎంపిడిఓపై చర్యలు తీసుకోవాలి

కొమురవెల్లి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : ప్రజా సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎంపిడిఓపై చర్యలు చేపట్టాలని మాజీ జడ్పీటిసి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి దాసరి కళావతి డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని అర్హులైన బీడీ కార్మికులకు పింఛను మంజూరు చేయాలని బీడీకార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించి ఎంపిడిఓ కార్యాలయం ఎదుట అందోళన చేపట్టారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపిడిఓ కార్యాలయంలో అందజేసిన అనంతరం అమె మాట్లాడారు. బీడీ పింఛన్ మంజూరులో ఐనాపూర్ పంచాయతీ కార్యదర్శి బీడీ కార్మికులను అవసరం లేని సర్టిఫికెట్లు తెమంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. మండలంలో విధులు నిర్వహించాల్సిన అధికారులు విధులకు హాజరు కావడం లేదని ఎప్పుడు చూసిన ఎంపిడిఓ కూర్చీ ఖాళీగానే ఉంటుందన్నారు. ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్‌తో సహా అన్ని శాఖల అధికారులు కలెక్టర్ కార్యాలయంలో అందుబాటలో ఉంటే కొమురవెల్లి ఎంపిడిఓ కార్యాలయంలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని అఫీసులో అధికారుల పనితీరు ఇలా ఉంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయన్నారు. పంచాయతీ కార్యదర్శి మొదలు జిల్లాలోని ద్వితీయ శ్రేణి అధికారుల వరకు లంచాల మత్తులో తూగుతున్నారని అరోపించారు. మండలంలోని కార్యాలయాలకు పర్యవేక్షణకు వచ్చిన జిల్లా అధికారులకు లంచాలు ముట్టిజెప్పి మండల కార్యాలయ అధికారులు సరిగా పనిచేయడం లేదని అరోపించారు. జిల్లా కలెక్టర్ స్పందించి అర్హులైన బీడీ కార్మికులకు పింఛన్ మంజూరుచేయాలని డిమాండ్‌చేశారు. లేని పక్షంలో కలెక్టరేట్ ఎదుట అందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, రాంసాగర్ సర్పంచ్ రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బక్కెపల్లి బాలకిషన్, తాడూరి మల్లేశం, పలు గ్రామాల బీడీ కార్మికులు పాల్గొన్నారు.

ఎంపిడిఓ కార్యాలయం ఎదుట అందోళన చేస్తున్న బీడీ కార్మికులు



కరపత్రాన్ని అందజేస్తున్న అరెకటిక అభివృద్ధి సంఘం నాయకులు

అరెకటికల ఆత్మీయ సభను విజయవంతం చేయాలి

మిరుదొడ్డి, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : అరెకటికల న్యాయమైన డిమాండ్ల సాధనకై ఈనెల 20న సిద్దిపేటలోని నందాల వెంకటలక్ష్మి గార్డెన్‌లో జరిగే అరెకటికల అత్మీయ సభను విజయవంతం చేయాలని అరెకటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గజబీంకర్ భూంపల్లి అశోక్, జిల్లా అధ్యక్షులు గజంభీకర్ మధులు అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ఎంపి, బీసీ సంఘాల జాతీయ అధ్యక్షులు అర్.కృష్ణయ్య తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో అరెకటికల అత్మీయ సభ కర పత్రాన్ని అవిష ్కరించి వారు మాట్లాడారు. రాష్ట్రంలో జనాభా దామాషా ప్రకారం సుమారు పది లక్షల పై చిలుకు అరెకటికలు ఉన్న అన్ని రంగాలలో వెనుకబడి ఉన్నారని ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 8 యేండ్లు కావస్తున్నా అరెకటికల జీవన స్థితిగతులు మారలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అరెకటికలు మటన్ వృత్తి కొనసాగించలేక కుటుంబాలను పోషించుకోలేక అత్మహత్యలకు పాల్పడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. ఇటీవల 7గురు అరెకటికలు అత్మహత్యలకు ఒడిట్టారని తెలిపారు. అరెకటికల వృత్తి భద్రత కల్పించాలని, రూ. 500 కోట్లతో ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని బీసీ డి నుంచి ఏ లోకి చేర్చాలని ఎలాంటి షరతులు లేకుండా 90 శాతం సబ్సిడీతో రుణాలు అందించాలన్నారు. అరికటికెల న్యాయమైన డిమాండ్ల సాధనకై అరెకటికలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు గజబీంకర్ బాలరాజు, బాలకిషన్, మక్కాజీ కిషన్ పాల్గొన్నారు.

పేదలకు సిఎం సహాయ నిధి ఒక వరం

దుబ్బాక, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయ నిధి ఒక వరంగా మారిందని రఘోత్తంపల్లి ఎంపీటీసీ పోలబోయిన లక్ష్మినారాగౌడ్ అన్నారు. రఘోత్తంపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి మహేందర్ రెడ్డి వైద్య సహాయం కోసం రూ.60 వేలు, కాంతుల వజ్రవ్వకు రూ.12 వేల సిఎం సహాయనిధి చెక్కులను సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు రాజి రెడ్డి, సింగిరెడ్డి, రాజు, చందు రెడ్డి, రంగారం, నర్సింలు, రవి పాల్గొన్నారు.

మత్తిడి దూకి రహదారిపైనే నీళ్లు

-ప్రజ్ఞాపూర్ ఊర చెరువును పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

గజ్వేల్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త): మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ ఊరచెరువు మత్తడి దూకడంతో నీళ్ళన్నీ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ రహదారిపైకి రావడంతో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజ్ఞాపూర్ చెరువు కట్ట కింద ఉన్న వ్యవసాయ స్థలంలో కొందరు ప్రైవేట్ వెంచర్లు వేయడంతో పాటు మున్సిపల్ శాఖ నిబంధనలకు విరుద్ధంగా లోతట్టు ప్రాంతాల్లో ఇళ్ళను నిర్మించారని, చెరువు కాలువలు సైతం కబ్జాచేసి ప్లాట్లు చేశారని, స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ప్రజ్ఞాపూర్ చెరువుకు గతంలో ఐదు కాలువలు ఉండగా ప్రస్తుతం ఒక్క కాలువ సైతం లేకపోవడంతో చెరువు నిండిన తర్వాత రోడ్డుపైకి నీరు చేరుతుందని అన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. మున్సిపల్ అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకొని చెరువు కింద కాలువలు ఉండేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, పద్మశాలి సంఘం కార్యదర్శి గుండు లక్ష్మణ్, మైనార్టీ ఉపాధ్యక్షుడు క్యాసారం బాబా, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు శివుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుంటుకు శ్రీనివాస్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో పర్యటిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మాట్లాడుతున్న నోడల్ అధికారి కృష్ణ

విద్యార్థుల భవితకు కృషి చేద్దాం : నోడల్ అధికారి కృష్ణ

గజ్వేల్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త): ప్రభుత్వం విద్యార్థుల్లో దాగి ఉన్న కనీస సామర్థ్యాలను వెలికి తీయడానికి గానూ ప్రవేశపెట్టిన తొలిమెట్టు కార్యక్రమంపై గజ్వేల్ మండలం అహ్మదీపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నోడల్ అధికారి కృష్ణ మాట్లాడుతూ కరోనా కాలంలో విద్యార్థులు చదవడం, రాయడంతో పాటు సాధారణ గణితంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి నిర్దేశించిన కనీస సామర్థ్యాలను, అభ్యసన ఫలితాలు సాధించే విధంగా ప్రణాళికలు రూపొందించుకునేలా తొలిమెట్టు కార్యక్రమం దోహదపడుతుందన్నారు. విద్యార్థులు పొందిన సామర్థ్యాలను ఎప్పటికప్పుడు మూల్యాంకనం చేసేలా కొత్త ప్రణాళికలు చేసుకోవాలని అన్నారు. ప్రాథమిక స్థాయి పిల్లల్లో గట్టి పునాది వేయాలనే ఆశయంతో ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ పేరుతో సామర్థ్యాలను పెంచాలనే సంకల్పంతో జాతీయ విద్యా పరిశోధన శిక్షణ మండలి పూనుకున్నదని, వారి ఆధ్వర్యంలో అభ్యసన ఫలితాలు రాబట్టడానికి అందరం సమిష్టిగా కృషి చేద్దామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల్లో మౌలిక భాషా సామర్థ్యాల సాధనకు తొలిమెట్టు కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. 220 పని దినాల్లో 140 రోజులు తొలిమెట్టు ప్రణాళికను అమలు చేయాలన్నారు. విద్యార్థులను అంతర్జాతీయ స్థాయిలో శాస్త్ర, సాంకేతిక రంగాల వైపు దిశగా విద్యార్థులు అడుగులు వేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమం విద్యార్థుల అభివృద్ధికి పునాది అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ఇన్‌ఛార్జి హెచ్ఎం దయానంద్, హఫీజ్, ఆర్‌పి.లింగం, సిఆర్‌పి రమేష్ పాల్గొన్నారు.

రూ. లక్షా 72వేలు పలికిన లడ్డూ

జగదేవ్‌పూర్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త): మండల పరిధిలోని చాట్ల పల్లి గ్రామంలో వినాయక యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద లడ్డూ వేలం నిర్వహించగా సిరిసినగండ్ల గ్రామానికి చెందిన పుల్ల మల్లయ్య దక్కించుకున్నారు. ఈ సందర్భంగా మండప నిర్వాహకులు మాట్లాడుతూ గత సంవత్సరం బొజ్జ గణపయ్య లడ్డూ రూ.42వేలకు వేలం పాడగా ఈ సంవత్సరం అత్యధికంగా లక్షా 72,500 పలకడం వినాయకుని మహి మానిత్వమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వినాయక యూత్ సభ్యులు, స్థానిక సర్పంచ్, మండల ఫోరం అధ్యక్షుడు రాచర్ల నరేష్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు మాసూరి కావ్యదర్గయ్య, వినాయక యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తా

మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సహాయ సహకారలతో సిద్దిపేట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తున్నానని మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు అన్నారు. సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 2వ వార్డులోని నర్సాపూర్‌లో మంత్రి హరీష్‌రావు అదేశాల మేరకు సోమవారం వల్లభాయ్‌పటేల్ రెడ్డి రైతు సేవ సంఘం భవన నిర్మాణానికి అమె భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ సిద్దిపేట మున్సిపాలిటీ ఇప్పటికే మంత్రి సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుందన్నారు. పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. 2వ వార్డును సైతం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సూతనంగా సిద్దిపేట మున్సిపాలిటీలో కలిసి వార్డులను దశల వారిగా ఇప్పటికే అభివృద్ధి చేయడం జరిగిందని ఎక్కడైనా అభివృద్ధి నిలిచిపోతే పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, వార్డు కౌన్సిలర్లు నాయిని చంద్రం, కలకుంట్ల మల్లికార్జున్, రెడ్డి సంఘం అధ్యక్షులు మదూరి నర్సింహ్మారెడ్డి, ఉపాధ్యక్షులు ఎర్రబోలు చిన్న కిష్టారెడ్డి, మాజీ కౌన్సిలర్ నర్సింహులు, రెడ్డి సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ మంజుల రాజనర్సు

జాతీయ నూతన విద్యా విధానానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తాం

ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి

సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త : జాతీయ ఉద్యమ అకాంక్షలకు రాజ్యాంగానికి, ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన జాతీయ విద్యావిధానం-2020లోపాలపుట్ట ద్వారా విద్యా వ్యవస్థ పెను ప్రమాదంలో పడనుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. విద్యార్థి లోకం దీనిని తిరస్కరించాలని విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో పాలకులు విఫలమవుతున్నారని అయన మండిపడ్డారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద మధ్య తరగతి వర్గాలకు విద్యను పూర్తిగా దూరం చేసే కుట్ర అమలు చేస్తున్నారని తెలిపారు. కేంద్రం నూతన జాతీయ విద్యావిధానం 2020 పేరుతో విద్యా కార్పోరేటీకరణ, విద్యా కేంద్రీకరణ, కాషాయికరణ చేయాలని చూస్తుందన్నారు. దేశంలో జాతీయ విద్యా విధానం వలన దాదాపు 90 శాతం విద్యార్థులు నాణ్యమైన విద్య పొందే హక్కును కోల్పోతారని తెలిపారు. విద్యా వ్యాపారీకరణ వలన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీలకు సామాజిక న్యాయం దూరం చేసే విధంగా ఉందని అందోళన వ్యక ్తం చేశారు. స్కూల్ కాంప్లెక్స్ పేరు మీద చుట్టు పక్కల ఉన్న గ్రామాలలోని బస్తీ లోని ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తుందన్నారు. చదువులపై జీఎస్‌టి భారం పలికిమాలిన చర్య అన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక్షంగా విద్యా వ్యాపారానికి శ్రీకారం చుట్టాయని తెలిపారు. ప్రభుత్వ విద్య వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తామన్నారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు బోనగరి మహేందర్, జేరిపోతుల జనార్ధన్, సంగెం మధు, చిట్యాల శేఖర్, గడిపే సుజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

చెట్లను తొలగించిన యజమానిపై చర్యలు తీసుకోవాలి

-బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి అనిల్‌గౌడ్

హుస్నాబాద్ రూరల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త : హుస్నాబాద్ మండలంలోని తోటపల్లి శివారులో దాదాపు వంద తాటి చెట్లను తొలగించి 40 మంది గౌడ కుటుంబాలను రోడ్డు పాలు చేసిన భూయజమాని పెర్యాల దుర్గా ప్రసాద్‌రావు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్క అనిల్‌గౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని తాటిచెట్లను నరికేందుకు జిల్లా కలెక్టర్ ఏ విధంగా అను మతి ఇచ్చారో రోడ్డునపడ్డ గౌడన్నలకు సమాదానం చెప్పాలన్నారు. వెంటనే ఉన్న తాధికారులు స్పందించి తాటిచెట్లనే నమ్ముకుని రోడ్డున పడ్డ గీత కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నష్టపోయిన గౌడన్నలతో లకసి పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

అక్కన్నపేట, సెప్టెంబరు 12, ప్రభాతవార్త : మండలానికి చెందిన గుగులోతు బీకాంత్, కొంకటి శరణ్యలు ఇటీవల మరణించగా ఈ విషయాన్ని అక్కన్నపేట ఎంపిటిసి, టిఆర్ఎస్ పార్టీ అక్కన్నపేట మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు ద్వార తెలుసుకున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ స్పందించి తక్షణమే వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. సహాయాన్ని అందించిన వారిలో సాంబరాజుతో పాటు ఎంపిపి మాలోతు లక్ష్మిభీలునాయక్, జడ్పిటిసి భూక్య మంగత్రీనివాస్, మార్కెట్ చైర్మెన్ కాసర్ల అశోక్‌బాబుతో పాటు తదతరులు పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

మర్కుక్, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త): మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు సోమవారం షీటీమ్ పోలీసు బృందం ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీమ్ ఏఎస్ఐ అమృత్ మాట్లాడుతూ జిల్లా పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ఆదేశాల మేరకు విద్యార్థులకు మహిళల రక్షణ, పోక్సో చట్టంపై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. షీటీమ్ మహిళలు, విద్యార్థుల భద్రత, రక్షణ కోసం పనిచేస్తున్నాయని, ఎవరైనా ఆకతాయిలు వేధింపులకు గురిచేసినా, మానసికంగా, శారీరకంగా హింసించినా, సోషల్ మీడియాలో ఫోటోలను మార్చి ఇబ్బందులు పెట్టినా షీటీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా కొత్త వ్యక్తులు చెప్పే మాయమాటలకు మోసపోవద్దని పేర్కొన్నారు. ఏమైనా ఇబ్బందులు ఎదుర్కున్నట్లయితే డయల్ 100కు లేదా పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెం.8333 998699 లేదా షీటీమ్ వాట్సాప్‌నెం.7901640437నెంబర్లకు ఫిర్యాదు చేసినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉపాధ్యాయులు చెప్పిన విద్యా బోధన శ్రద్ధగా విని బాగా చదువుకోవాలని సూచించారు. ఈ అవగాహన సదస్సులో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ సంజీవరెడ్డి, మహిళా కానిస్టేబుల్ జ్యోతి, కానిస్టేబుల్ యోగేందర్, అన్వేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ములుగు, సెప్టెంబర్ 12 (ప్రభాతవార్త): ములుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గెస్ట్ లెక్చరర్లుగా పనిచేయుటకు అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి.బుచ్చిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. హిందీ, భౌతికశాస్త్రం సబ్జెక్టులకు తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో బోధించుటకు పిజి అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు

కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

సిఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

రాయికోడ్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త: 57 సంవత్సరాలు నిండిన అర్హులైన అందరికి ఆసరా పెన్షన్‌లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చిరకాలంగా పేదల గుండెల్లో నిలిచిపోతారని జడ్పీటిసి సభ్యులు మల్లికార్జున్‌పాటిల్ అన్నారు. సోమవారం మండలంలోని ఔరంగనగర్ గ్రామంలో జడ్పీటిసి సభ్యులు లబ్దిదారులకు ఆసరా పెన్షన్ పత్రాలను పంపిణీ చేశారు. అంతకు ముందు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, లబ్దిదారులతో కలిసి సిఎం పటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దండు నాగార్జున, హస్నాబాద్ సర్పంచ్ హన్మంత్, ఉప సర్పంచ్ మొగులమ్మ బసప్పా, పంచాయితీ కార్యదర్శి గీతా, టిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షులు వెంకటేశం, నాయకులు కాశయ్య, బక్కయ్య, అంజయ్య, మల్లన్న, దుర్గయ్య, ఇంద్రజిత్ పాటిల్, నాగులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన వినాయక శోభాయాత్ర

వినాయక శోభాయాత్రలో పాల్గొన్న శ్రీనివాస్‌గౌడ్

పటాన్‌చెరువు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో ప్రతిష్టించిన గణపతి విగ్రహాలను నిమర్జనం కోసం తరలించే శోభాయాత్రలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని భానూర్ రామేశ్వరం బండ, ఇంద్రేశం గ్రామాల్లో నిర్వహించిన శోభాయాత్రలో పటాన్‌చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు కార్యక్రమంలో సర్పంచ్ పెంటయ్య, మాజీ సర్పంచ్‌లు శ్రీహరి, శివానందం, ఎంపిటిసి సభ్యులు యాదగిరి, ఉప సర్పంచ్ శ్రీశైలం, రాధాకృష్ణ, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, విక్రమ్ గౌడ్, రాములు గౌడ్, శ్రీనివాస్, శివకుమార్, సామయ్య, రవీందర్, భిక్షపతి, నాగరాజు, పాండు, సతీష్‌గౌడ్, నరేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌కు దేవులపల్లి రైతులు వినతి

కలెక్టర్ శరత్‌కు మెమోరాండం అందజేస్తున్న దేవులపల్లి రైతులు

హత్నూర, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: దేవులపల్లి గ్రామంలో కాళేశ్వరం కాలువ, దేవులపల్లిలో నారాయణఖేడ్ కాళేశ్వరం కాలువ, ఆర్‌ఆర్‌ఆర్‌లో వ్యవసాయ భూములు కోల్పోయిన దేవులపల్లి రైతులు సోమవారం నాడు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శరత్‌కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. గ్రామ రైతులు మూడు పర్యాయాలు భూములు కోల్పోయి రైతుల పరిస్థితి ఆధ్వాన్నంగా ఉందని, రైతులని ఆదుకోవాలని భూమికి భూమి ఇవ్వాలని, గ్రామ రైతులు కలెక్టర్ శరత్‌కు మెమోరాండం సమర్పించడం జరిగింది. రైతులు వీరేశం గౌడ్, బ్యాగరి మల్లేశం, గౌస్, సత్య గౌడ్, విఠల్ గౌడ్, కొండగల్ల మల్లేశం, మన్నే శ్రీనివాస్, పండరి, నర్సింహారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీకాంత్, శాబోద్దిన్, గౌండ్ల కృష్ణా గౌడ్ పాల్గొన్నారు.

పోషన్ మాసోత్సవాలపై అవగాహన

పోషన్ ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

దుబ్బాక, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: ఐసీడీఎస్ దుబ్బాక ప్రాజెక్ట్ పోషన్ మాసోత్సవాలు 1 నుండి సెప్టెంబర్ 30 వరకు నిర్వహించడంతో పాటుగా, దుబ్బాక ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని అంగన్‌వాడీ సెంటర్లలో ప్రతి లబ్ధిదారులకు పోషక ఆహారం అందిస్తూ వాటి విలువ లపైన అవగాహన కల్పించడం జరుగుతుందని ఐసీడీఎస్ సీడీపీఓ చంద్రకళ అన్నారు. పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం దుబ్బాక పట్టణ పరిధిలో ప్రాజెక్ట్ లెవల్ అంగన్‌వాడీ టీచర్లు పట్టణంలోని ప్రజలకు పోషన్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, ప్రజలకు పోషకాహార విలువలపై అవగాహణ కల్పించారు. ఈ సందర్భంగా దుబ్బాక ఐసీడీఎస్ సీడీపీఓ చంద్రకళ మాట్లాడుతూ దుబ్బాక ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని అంగన్‌వాడీ సెంటర్లలో ప్రతి లబ్ధిదారులకు పోషక ఆహారం అందిస్తూ వాటి విలువలపైన అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి నెల తల్లి, బిడ్డల బరువులు, ఎత్తులు తూచి పోషకాహార లోపం ఉన్న పిల్లలకు వైద్యాధికారుల సూచనల మేరకు అదనపు పోషక ఆహారం అందించి సాధారణ స్థితికి తేవడంలో అంగన్‌వాడీలు స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు అనురాధ, విజయలక్ష్మి, అంతుల్ మాటిన్ శరీన్, పోషన్ అభియాన్ సిబ్బంది వెంకట ప్రసాద్, శ్యాంసన్, ఆఫిస్ సిబ్బంది సురేష్, జనార్ధన్, సుధారాణి, దుబ్బాక, మిర్‌దొడ్డి, తోగుట, దౌల్లాబాద్ మండలాల అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా చింతా ప్రభాకర్

సంగారెడ్డి మున్సిపాలిటీ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్‌కు తెలంగాణ హ్యాండ్లూమ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. టీఆర్ఎస్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న చింతా ప్రభాకర్ కు కార్పొరేషన్ చైర్మన్ పదవి రావడంపట్ల టీఆర్ఎస్ జిల్లా నాయకులు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చింతా ప్రభాకర్ రెండు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగుతారు.

విస్తృత శ్రేణి పాడిలను విడుదల చేసిన ఎంటీఆర్

తెలుగు ఆహార మార్కెట్‌లో తమ స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ ఎంటీఆర్ ఫుడ్స్ ఇప్పుడు విస్తృత శ్రేణిలో పొడులను ఏపీ, తెలంగాణ మార్కెట్‌ల కోసం విడుదల చేసింది. ఎంటీఆర్ ఫుడ్స్ తెలుగు మాతృమూర్తులతో కలిసి పనిచేయడంతో పాటుగా అత్యధికంగా తినడానికి అమితా సక్తి చూపే కంది, ఇడ్లీకారం, కరివేపాకు పొడిలను విడుదల చేసింది.

15న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

కలెక్టర్ అధికారులతో జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావేశం

సంగారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: జాతీయ నులిపురుగల నివారణ దిన్సోవంలో భాగంగా కార్యక్రమానికి సంబంధించిన జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావేశము సోమవారం నాడు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాయ సమావేశమందిరంలో నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఈ కార్యక్రమానికి సంబంధించిన వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో నులిపురుగులు నివారణ దినోత్సము ఈ నెల 15వ తేదీ, గురువారం నాడు జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడుతుంది. ఎవరైనా మిగిలిన వారున్నచో మాప్‌ఆప్‌లో భాగంగా ఈ నెల 22వ తేదీన ఆల్బెండజోల్ మాత్రలను మ్రింగిస్తారు. ఈ కార్యక్రమంలో 1-19 సంవత్సరాల వయస్సున వారందరికి ఈ ఆల్బెండజోల్ మాత్రను మ్రిగింస్తారు. నులిపురుగుల వల్ల బాల బాలికలకు కౌమార బాల, బాలికలకు రక్తహీనత కలుగుతుందని, అంతే కాకుండా కడుపునొప్పి, ఆయాసము, మొదలైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అందుకోసం 1-19 సంవత్సరాల వయస్సున్న అంగన్‌వాడి పాఠశాల, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు బడి బయటి పిల్లలకు ఈ మాత్రను ఖచ్చితంగా మ్రింగించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ అన్నారు. ఇందుకు సంబంధించిన భాగస్వాములైన అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయావలసిందిగా సూచించారు. ఇందులో భాగంగా జిల్లా వైద్య ఆర్యోగ శాఖాధికారి డాక్టర్ గాయత్రిదేవి మాట్లాడుతూ జిల్లాలో 4,19,565 మంది 1-19 సంవత్సరాల పిల్లలను లక్ష్యంగా చేసుకున్నామన్నారు. 1790 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, 100 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు, 1505 అంగన్ వాడి కేంద్రాలలో ఈ నూలిపురుగుల నివారణ మాత్ర ఆల్బెండ్‌జోల్‌ను మ్రిగించనున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో 1-5 సంవత్సరాల వారు 101754 నమోదు అయ్యారు. 6434 మంది నమోదు కాని వారున్నారన్నారు. 6-19 సంవత్స రాల లోపు గల పాఠశాలలో లేనివారు 10,850 మంది, 16-19 సంవ్సరాల కళాశాల విద్యార్థులు 36051 మంది, 6-16 సంవత్సరాల వారు 2,64,476 మంది ఉన్నట్లు తెలియజేశారు. ఇందుకు గాను 928 మంది 1459 మంది అంగన్‌వాడి టీచర్‌లు, 1790 పాఠశాల వారు, 100 మంది కళాశాల ప్రతినిధులను శిక్షణా పూర్తి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజర్షి షా, కార్యక్రమలు విజయవంతం కావాలంటే అందరూ కూడా పనిచేయాలని సూచించారు. నూలిపురుగుల నివారణ కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ సమావేశంలో డాక్టర్ శశాంక్ దేశ్‌పాండే డిడబ్ల్యూఓ ఎ పద్మావతి, డిఐసిఓ డాక్టర్ కె రాజేశ్వరి, డిఈఓ గోవింద్ రావ్, డిపిఓ వి ఎస్ మోహన్, డిఆడివో సిహెచ్ శ్రీనివాస్ రావు జెడ్పి సీఈఓ, సిహెచ్ యాదయ్య, డిసిహెచ్ఎస్ డాక్టర్ సంగారెడ్డి, డాక్టర్ మనోహర్‌రెడ్డి, పెడియాట్రిషియన్ డాక్టర్ ఎ అశోక్, డిఎంఓ డాక్టర్ ప్రవీణ్ కుమార్, సిహెచ్ఓ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

టాస్క్‌ఫోర్స్ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శరత్

తహస్దీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

హనుమాన్ దేవాలయ భూములను సంరక్షించాలి

హత్నూర, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: సోమవారం నాడు చీకుమద్దూర్ గ్రామ ప్రజలు హనుమాన్ మందిర దేవాలయ భూములను సంరక్షించాలని, దేవాలయ భూములను ఎటువంటి క్రమవిక్రయాలు జరపరాదని 77 సర్వే నెంబర్‌లో గ్రామానికి చెందిన మంగలి రాములు విక్రయించడం జరిగిందని, అట్టి విక్రయ భూమిని ఆపాలని హత్నూర తాహసిల్దార్ మాట్లాడుతూ చీక్ మద్దూరు గ్రామంలోని సర్వే నెంబర్ 77229475 16 మొత్తం విస్తీర్ణం 8 ఎకరాల 34 గంటల హనుమాన్ దేవాలయ భూములను ఎటువంటి క్రయ విక్రయాలు జరపకుండా చూడడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉప సర్పంచ్ అనంతరెడ్డి, వార్డు సభ్యులు హుస్సేన్ సాబ్, నర్సింలు, గ్రామ ప్రజలు, మాజీ సర్పంచ్ పుట్టి శ్రీశైలం, శ్రీనివాస్‌రెడ్డి, మల్లేశం, ప్రవీణ్‌రెడ్డి, శ్రీశైలం, ఆంజనేయులు, బ్రహ్మం, రాములు, సాయిరెడ్డి, మొగులయ్య, జగదీశ్వర్, బాగారెడ్డి, నర్సింలు, గణేష్, సత్యనారాయణ, నవీన్, సత్యనారాయణ, కిష్టయ్య, విఠల్, రాములు, యాదగిరి, వీరారెడ్డి, చెన్నయ్య, రాంరెడ్డి, విఠల్, మాధవరెడ్డి, రాజు, రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

వరదనీటి కాలువలో పడి వ్యక్తి మృతి

అల్లాదుర్గం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం చిల్వర్ గ్రామంలో సోమవారం నాడు ఓ వ్యక్తి వరనీటి కాలువలో పడి శవమై తేలిన ఘటన కలకలం రేపింది. సోమవారం ఉదయం మందాపూర్ వెళ్లే దారిలో నీటి కాలువ దగ్గర దుర్వాసన రావడంతో చుట్టుప్రక్కల వారు చూసి వాసన పట్టిన మృతదేహం కనిపించడంతో కుటుంబ సభ్యులకు తెలపగా వారు బోరున విలపించారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం పెద్దరెడ్డిపేట గ్రామానికి చెందిన ఎండి ఖలీం (36), తన ఇద్దరు పిల్లలు హైదరాబాద్‌లో కూలిపని చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. గత వారం రోజుల క్రితం తనభార్యతో పాటు అత్తవారిఇళ్లుఅయినా చిల్వర్ గ్రామానికి వచ్చి గత రెండు మూడు రోజుల క్రితం హైదరాబాద్ వెళ్ళి వస్తానని చెప్పి వెళ్ళినాడని, సోమవారం రోజు రోడ్డుప్రక్కన ఉన్న నీటికాలువలో శవం కనిపించాడని, అటుగా వెళ్తున్న స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. అయితే రెండు మూడు రోజుల నుండి కూరుస్తున్న వర్షాలకు భారీగా వరద వస్తుండడంతో నీటి ప్రవహాన్ని చూసేందుకు వెళ్లి కాల్వర్టు పైనుండి ప్రమాదవశత్తు పడడంతో ఈత రాక మృతిచెందిఉండవచ్చునని కుటుంబీకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం నాడు ఉదయం వరద ప్రవాహం తగ్గడంతో అటుగా వెళ్తున్న గ్రామస్తులకు కల్వర్టు వద్ద మృతదేహం కనపడడంతో స్థానికులు కుటుంబీకులకు, పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానికుల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీయగా అది ఖలీం శవం అని తెలియడంతో విషయం తెలుసుకొని అక్కడికి చేరుకున్న కుటుంబీకులు కలీమ్ శవాన్ని చూసి బోరున విలపించారు. బయటికి వెళ్తున్న అని చెప్పిన కలీమ్ ఇలా విగత జీవిగా పడిఉండడం చూసిన కుటుంబీకుల రోదనాలతో చూడడానికి వచ్చిన స్థానికులకు కంటతడి పెట్టించాయి. మృతుడి స్థలం కామారెడ్డి జిల్లా పెద్దరెడ్డి గ్రామం కాగ గత నాలుగైదు సంవత్సరాలుగా అత్తరింటిలో ఉంటూ జీవనం గుడపుతున్నారు. పోలీసలు శవపంచనామ జరిపి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వఆసు పత్రికి తరలించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చెక్కులను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: సోమవారం నాడు సదాశివపేట మండలానికి చెందిన వెల్టూర్ గ్రామానికి చెందిన వై కవిత కు 37 వేల 500 రూపాయలు, వై వినయ్ కు రూపాయలు 60 వేలతో మెరుగైన వైద్యం అందించడానికి గాను మొత్తం 97,500 రూపాయల చెక్కులను సంబంధిత బాధితులకు సంగారెడ్డి మాజీ శాసనసభ్యులు చింతా ప్రభాకర్ క్యాపు కార్యాలయంలో సొసైటీ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి తో కలిసి ఇవ్వడం జరిగింది. పేద ప్రజలకు మంచి, మెరుగైన చికిత్స చేసుకోవడానికి మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తూ, పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు, రైతులకు అలాగే అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో రకాలుగా పథకాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనని అన్నారు. రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్తప్రభాకర్‌రెడ్డి లకు బాధితుల తరుపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, సర్పంచ్ లక్ష్మారెడ్డి, నరేష్ గౌడ్, మాజీ సర్పంచ్ సత్యానారయణ, మాజీ ఎంపీటీసీ కుమార్, ఆత్మకమిటీ డైరెక్టర్ తొంట రాజు, చోటుమియా, సురేష్, తదితర నాయకులు ఉన్నారు.

నూతన ప్రిన్సిపాల్‌కు ఘన సన్మానం

నారాయణఖేడ్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: నారాయణఖేడ్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలకు నూతన ప్రిన్సిపాల్‌గా పి. సాయిరెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సోమవారం విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ పి. సాయిరెడ్డికి పూలమాల శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిద్రండుల్రు మాట్లాడుతూ విద్యార్థులకు మంచి విద్య బోధన అందించి హాస్టల్‌లో అన్ని వసతులు కల్పించాలని ప్రిన్సిపాల్‌ను కోరారు. పాఠశాలలో ఉన్న సమస్యలు ఏమైనా ఉంటే పై అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. హాస్టల్‌లో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు నర్సింలు,శ్రీను, కుమార్, అశోక్, పి.రాజు, తదితరులున్నారు.

విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొన్న విదేశీ వర్సిటీల బాధ్యుల దృశ్యం

అత్యుత్తమ కోర్సులు-ఆకర్షణీయ ఉపకార వేతనాలు

స్టడీఎబ్రాడ్ ఫెయిర్‌లో విదేశీ వర్సిటీ ప్రతినిధులు

పటాన్‌చెరువు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త: విద్యార్థుల అభిరుచులకు తగ్గట్టుగా అత్యుత్తమ కోర్సులు, ప్రపంచ శ్రేణి మౌలిక సదుపాయలతో అత్యధిక ప్రాంగణ నియామకాలతో, ఆకర్షణీయ ఉపకార వేతనాలతో అందుబాటులో ఉన్నట్లు అమెరికా విశ్వవిద్యాలయాల ప్రతినిధులు వెల్లడించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం స్టడీ ఎబ్రాడ్ పేరిట నిర్వహించిన ఫెయిర్‌లో బోస్టన్ విశ్వవిద్యాలయం మార్కెటింగ్- ఎన్‌రోల్‌మెంట్ డైరెక్టర్ మార్క్ ఐ.ఖాన్, కొలంబియా అసోసియేట్ డైరెక్టర్ మేఘన్ జెన్సీసన్, జార్జ్‌వాషింగ్టన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బ్రిట్టనీ జి.రైట్, న్యూయార్క్ విశ్వవిద్యా లయం అసిస్టెంట్ డైరెక్టర్ కెర్రీబౌలింగ్, సీడ్ గ్లోబల్ ఎడ్యూకేషన్ సహ వ్యవస్థాపకులు పటాస్ ఫట్నాల్‌లు పాల్గొని విద్యార్థులతో నిర్వహించిన ముఖాముకిలో తమ కోర్సులు, ప్రాముఖ్యత, వసతులు, ధరఖాస్తులు, ట్యూషన్ ఫీజులు,ఆర్థిక సహాయం (స్కాలర్‌షిప్) లాంటి వివరాలను విశదీకరించారు. విద్యార్థులు లేవనెత్తిన పలు సందేహాలకు నివృతి పర్చారు. ఫెయిర్‌లో ధరఖాస్తు చేసుకున్న గీతం విద్యార్థులకు ధరఖాస్తు రుసుము మినహాయింపుతో పాటు ప్రత్యేక స్కాలర్ షిప్‌లు అందచేస్తామని హామి చేశారు కార్యక్రమంలో గీతం ఇంజనీరింగ్ డీన్ సి విజయశేఖర్, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్ సీతారమయ్య, కేరీర్ గైడెన్స్ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ నాతి వేణుకుమార్, హ్యూమానిటీస్ డైరెక్టర్ ప్రొఫెసర్ వై ప్రభావతి, ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీఎస్ కుమార్, ఆర్కిటెక్చర్ డైరెక్టరర్ ప్రొఫెసరర్ సునీల్‌కుమార్, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

బిజెపి భరోసా యాత్రలో నేతల కుమ్ములాట

భరోసా యాత్రలో నేతలు కుమ్ములాట దృశ్యం

సదాశివపేట, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: సంగారెడ్డి జిల్లా సదాశివపేటలో బిజెపి భరోసా యాత్రలో నేతల కుమ్ములాట సోమవారం పట్టణంలోని స్థానిక శంబు లింగేశ్వర ఆలయం ముందు నిర్వహించిన ప్రజాగోస బిజెపి భరోసా యాత్రలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మరో మారు బయటపట్ట అంతర్గత విబేధాలతో ఒకరికొకరు దూషించుకుంటూ కుమ్ములాటలు చేసుకున్నారు. బిజెపి పార్టీ జెండా ఆవిష్కరించే సమయంలో తమ వర్గం అంటే తమవర్గ అంటే తమవర్గం వారే ఆవిష్కరణ చేయాలంటూ సంగారెడ్డి ఇంఛార్జ్‌దేశ్‌పాండే, రాష్ట్ర సభ్యుడు వేణుమాధవ్, నాయకలు బహాబహి దిగి, ఒకరిపై ఒకరు చేయి చేసుకున్నారు.

ర్యాంక్ సాధించిన శ్రీకర్‌ను సన్మానిస్తున్న వాసవిక్లబ్ సభ్యులు

కొల్చారం, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన ఆరుగొండ శ్రీనివాస్ గుప్తా, నీరజల దంపతుల కుమారుడు శ్రీకర్ జెఈఈ మెయిన్‌లో 26వ ర్యాంకు, అడ్వాన్స్‌లో 88వ ర్యాకు సాధించాడు. ఈ సందర్భంగా ఏవోపా బ్యాంక్‌మెన్ ఛాప్టర్స్ కార్యవర్గం సంఘం శ్రీకర్ కు ఘనంగా పూలమాలలువేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మెమొంటో అందజేశారు. శ్రీకర్ కు ప్రోత్సహించి ముందుకు నడించిన తల్లిదండ్రులు శ్రీనివాస్ గుప్తా, నీరజ లకు జిల్లా ఆర్యవైశ్య మహాసభ, అనుబంధ సంస్థలు, మెదక్ పట్టణ ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్స్ సభ్యులు మనస్ఫూర్తిగా శ్రీకర్ కు అభినందించారు. శ్రీకర్ కు మునుముందు బాగా కష్టపడి ఇంకా మంచి ర్యాంకులు సాధించాలని, తల్లిదండ్రులకు మంచిపేరు తెచ్చిపెట్టి, తన భవిష్యత్తుగా బాగా తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు.

వ్యవసాయ పంటలను పరిశీలించిన అధికారి

సిర్గాపూర్, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త: సిర్గాపూర్ మండల పరిధిలోని అంతర్‌గామన, బోక్కస్‌గామ్ గ్రామాల్లోని రైతులు వేసిన ఆయా పంటలను మండల వ్యవసాయ అధికారులు సోమవారం పరిశీలించారు. ఇటీవల భారీ వర్షాలకు కురిసిన పంటలకు తెగుళ్లు సోకే అవకాశం ఉన్నందున రైతులు పత్తి, సోయా, మినుము, చెరకు తదితర పంటలను పరిశీలించి జాగ్రతలు తీసుకోవాలని రైతులకు అధికారులు సూచించారు.

ఎడ్యూకేషన్ కిట్స్‌లు పంపిణీ

సంగారెడ్డి మున్సిపాలిటీ, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త: సోమవారం నాడు పటాన్‌చెరు మండంలోని నందిగామ గ్రామంలో ఎంపియుపిఎస్ పాఠశాలలో మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ సంగారెడ్డి వారు పార్కర్ హనీఫ్ ఇన్ ఇండియా వారి సహకారంతో పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు ఎడ్యూకేషన్ కిట్స్ బుక్స్, బ్యాగ్స్, బెల్ట్, షూ, టై, బెల్ట్, ప్రొజెక్టర్స్, జైపుల్ లెర్నింగ్ కిడ్స్ తదితర వస్తువులు ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడ్వాన్ డైరెక్టర్ హెచ్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశా లను బలోపేత చేసేదిశగా గ్రామంలోని పిల్లలందరూ ప్రభుత్వం పాఠశాలలో చదువు కోవాలని ఇలాంటి కార్యక్రమాలు చేపడుతూ ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడ్వాన్ డైరెక్టర్ హెచ్ మధుసూదన్‌రెడ్డి తోపాటు సిడబ్ల్యూసి మెంబర్ వెంకటేశం, పార్కర్ సిఎస్ఆర్ సిబ్బంది, నందిగామ గ్రామ సర్పంచ్ ఉమావతిగోపాల్, పంచాయతీ సెక్రెటరీ పద్మావతి, ఎంపీటీసీ నాగలక్ష్మి, పాఠశాల హెచ్ఎం శైలజ పాల్గొన్నారు.

గవర్నెప్లాట్‌ఫాం కోసం ఏడబ్ల్యూఎస్‌ను ఉపయోగిస్తున్నట్లు ప్రకటన

అమెజాన్ వెబ్‌సర్వీసెస్ ఐఎన్‌సి ఇది ఒక అమెజాన్.కామ్ సంస్థ ఢిల్లీయూనివర్సిటీ సమర్థ జీవోవీ-ఓపెన్ సోర్స్,భద్రమైనది, కొలువగల ఎప్పుడైనా మార్చగల పద్ధతిని ఆ టోమేషన్‌ని దేశంలో ఉన్న సంస్థలకి ఈ గవర్నెప్లాట్ ఫామ్‌ను ప్రవేశపెట్టేందుకు ఏడ బ్ల్యూఎస్‌నును ఉపయోగిస్తుందని ప్రకటించింది.

విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

పటాన్‌చెరువు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త: మండలంలోని నందిగామ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం విద్యా సమాగ్రిలను పంపిణి చేశారు. మెడ్వాన్ స్వచ్ఛంద సంస్థ పార్కరన హనీఫ్ ఇన్ ఇండియా వారి సహకారంతో పాఠశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు విద్యా సామాగ్రి (బుక్స్, బ్యాగ్స్, బెల్ట్, షూ, టై, ప్రొజెక్టర్, జైపుల్ లెర్నింగ్ కిడ్స్)లను అందచేశారు. కార్యక్రమంలో మెడ్వాన్ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, సిడబ్లూసి సభ్యులు వెంకటేశం, పార్కర్ సిఎస్ఆర్ సిబ్బంది, నందిగామ సర్పంచ్ శ్రీమతి ఉమాదేవి గోపాల్, పంచాయితీ కార్యదర్శి పద్మావతి, ఎంపిటిసి సభ్యులు నాగలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

-టిఆర్ఎస్ నాయకులు గూడెం మదుసూధన్‌రెడ్డి

పటాన్‌చెరువు, సెప్టెంబరు 12, ప్రభాతవార్త: నూతనంగా దేవాలయాల నిర్మాణం, పురాతన ఆలయాల జీర్ణోద్ధారణకు కార్యక్రమాలకు తమ వంతు సంపూర్ణ సహకారం అందిస్తామని టిఆర్ఎస్ నాయకులు గూడెం మదుసూధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద కంజర్ల గ్రామంలో 40